# ★ సంజె దీపం ★

పూర్వం అంటే, మూడు తరాలక్రితం.

కృష్ణామండలంలో, బందరు, అనే గ్రామం ఉండేది.

ఉండేది!. అనగా, యిప్పుడేమైంది?

మాయమైంది!

పేరా. ఊరా?.

"పేరసి!. మునుపటి ఊరు లేదు, వెనుకటి పేరు లేదు." అని ఎవరన్నా అన్నారే అనుకోండి!.

-యిలా అనడం సబబేనా? కృష్ణాజిల్లా భూగోళంలో, బందరు అనే ఒక మహాపట్టణం ఉందని, అచ్చులో కొట్టొచ్చేట్టు కనబడుతూందే. దాని మాట ఏమిటి? అంటారా?.

అదే చెప్పొచ్చేది! అదొక రకమైన అచ్చుతప్పు... కాదయ్యా. అదే యిది!. అని ఓటిస్తారా?. మీ చిత్తం: వెనుకటికి.. మా తాతయ్య పెత్తండ్రి కొడుకు, శ్రీ మద్రామాయణం ఎక్కడో నైలునదీ ప్రాంతాలలో జరిగిన కథ అంటూ, ఓ పద్దెడు పుస్తకం వ్రాశాడు: అంతటితో, మన మందరం భద్రాద్రికి వెళ్ళడం. పర్ణశాల చూడబోవడం, కట్టిపెట్టి, పరుగూ పరుగూ, రాంభజన చేసుకుంటూ యీజిప్టు పరుగెత్తామా?. అది అలా ఉంచండి; ఓ దక్షిణాది ఆసామీ. బాగా పార జదివిన వాడు.- క్రిస్తునాథన్నారట, అతగాడు. ఎక్కడివాడో కాదు, సిసలైన అరవ. కంసాలి బిడ్డడని, సవాలక్ష ఉపపత్తులు ఏకరువుపెడుతూ, మోపెడు గ్రంథం చేశాడు: అంతటో ఏమైంది.

యిదీ! అంతే; కనుకనే,. పెద్దలు ఊరికే అన్నారా? చెప్పేడు మాటలు విని,. విన్నవి నమ్మి. అలా మాట మీదనే ఉన్న మనిషి బాగుపడతాడు కాని,. పుస్తకం చేతబట్టినవాడు ప్రయోజకుడౌతాడా?. ఔనయ్యా!. ఒక్క తార్కాణం! కాళిదాసుగారున్నారా?. ఆయన ఓ పుంజీడు పుస్తకాలు వ్రాసిన మనిషేనా? అలాటి వాడు.. ఆ మేఘుడితో ఏమన్నాడు,. "ఒరే నాయనా,. నీవు.. నేను చెప్పిన పద్ధతిలో పోయి పోయి,. అవంతికి జేరుకోంగానే.అక్కడ వెనుకటి భోగట్టాలన్నీ కథలూ కమామీషులుగా,. చెప్పేవృద్ధులుంటారు. అవన్నీ తీరుబడిగా ఆలకించి అప్పుడు ముందుకు సాగిపోతివో,. అనుకున్న పని సలక్షణంగా సానుకూలం అవుతుంది!."

అలాగే జరిగినట్టు వింటున్నామా లేదా?.

ఏతావతా. ఎక్కడికొచ్చాం.

ఉన్నచోటే ఉన్నాం!. యిహ అడుగు ముందుకు వేద్దాం!

అలా పదచలనంజేస్తే. ఇదిగో యీ సందు దొంచిపోయి,. ఆ మలుపు తిరిగి,. అదిగో ఆ వేప చెట్టున్నదే,. అది దాటగానే,. ఆ కనబడే పెంకుటిల్లే. కమసాలి కాంతయ్యది!

కాంతయ్య. విశ్వాగ్ని హోత్రి.

అది,. కుల వృత్తి. అనగా, నగా నాణెం, ఏమన్నా జేస్తాడా?.

రచన:

మల్లాది రామకృష్ణశాస్త్రి

చేసే పనే అది.

నగలు కాదు,. నాణాలు!

ఆహా?. అంటే గుట్టుచప్పుడు కాకుండానా?

అహా!. భారాభాటంగానే.

మరి,. సర్కారు యిలాకా వారికి తెలిస్తే. నేరం కాదా! తెలిసిందో తెలియదో,— మనకు వారు తెలియజెప్పలేదు. కాని,. అది మట్టుకు నేరం కాలేదు!.

కాక ఎలా పోతుందా?. యిదయ్యా. అసలు కథ!.

కాంతయ్య తండ్రి, పోలీసు హెడ్ నౌకరీ జేశాడు: చేసినన్నాళ్లూ, మంచివాడనే,. అటు అధికార్లచేతా,. యిటు అలగాజనంచేతా,. అనిపించుకున్నాడు: వచ్చే జీతం రాళ్ళతోనే సరిపెట్టుకునే వాడు కాబట్టి,. కాయా కసురుకూ చేజాచే అగత్యం లేనందువల్ల ముక్కుకు సూటిగా పోవడమునకు,. అభ్యంతరం లేకపోయింది:

కాని, మనిషి యింత మంచికిపోవడం భగవంతుడు మెచ్చలేదేమో అన్నట్లు,. ఎవరో శాపం పెట్టినట్లు. ఎన్నడో కాపురానికి వచ్చిన యిల్లాలు వచ్చింది వచ్చినట్లుందే కాని, ఓ నడికట్టు వేసుకునే పోణెం అంటూ లేకపోయె. తెలియక ఏ పాపం జేశామో,. యీ జన్మలకా ప్రాప్తంలేదేమో. యిలా వాపోయేవారంటే సహజమే కాదూ. కాదు! అది వట్టివాదు!

అలా అని,. ఆ యిల్లాలు, ఓ చెట్టుకూ పుట్టకీ మొక్కడం కాని,. ఎవరింట్లోనో అన్నాపిల్లను తొట్టిలో వేసినప్పుడు, ఆ పెనగలు బొక్కడంగాని, యిలాటి అక్కర మాలిన పనులు చేసేదా? ఊహుం.

మరి,. ఏం జేసేది?.

వారింటికి నాలుగిళ్ళ అవతల,. నేతివారి పంచలో,. సోమిదేవమ్మగారని ఓ పండు ముత్తైదు వుండేది: ఆవిడకు, పిల్లా పాపా లేరు.

శుక్రవారం. శుక్రవారం. పొద్దున్నేపోయి ఆవిడకు మొక్కితే,. ఆ యిల్లాలు ముమ్మారు చల్లగా దీవించేది: అంతే, మరో పూజా పుణ్యం అంటూ ఎరుగదు:

"పిల్లా పాపా లేనిదా..కి యీవిడ మొక్కడం ఏమిటి?. ఆవిడ దీవెనమీద ఆశపెట్టుకోవడం ఏమిటి!!" అని. యిరుగూ పొరుగూ వారు, మూతులు విరిచేవారు! అందుకు ఆవిడ ఒక్కటే అనేది "ఆంజనేయస్వామివారికి, పిల్లా పాపా ఉన్నారనే ప్రదక్షిణాలు చేస్తున్నారా?" దీనికి జవాబు ఏముంది?.చెప్పలేకనే,శాతాతనాలుపోయి "పోనిద్దురూ, అదో అతింతలు దినే పిచ్చిక!" అని సరిపెట్టుకునేవారు! ఆవిడ సంగతి అది!.

యిహ, హెడ్డుగారి సంగతంటారా. ఎక్కడో సముద్రాల అవతల, పల్లమాలిన దూరాన, సీమలో రాణీ ఉండి,. యిక్కడి వాళ్ళను చల్లని చూపులు చూసుకుంటూ రాజ్యంజేసే సత్యకాలం గనుక,. అప్పటి లెక్క ప్రకారం,. హెడ్డు గారంటే... రాజాగారంతటి హోదా!. కనుక నిగ్రహానుగ్రహ సమర్థులు కావడానికి తగిన అవకాశం ఉండేది.

మన హెడ్డుగారున్నారే,. అనుగ్రహం చూపించడం విషయంలో,. అలాటి మనిషి మరొహాడుండడు!

మచ్చుకు.

ఆ గ్రామంలో, - కన్యకా అమ్మవారు,. అందరిలోకీ కలిగిన దేవత!. ఆ తల్లికి,. లెక్కసరిగా, ఏడువారాల సొమ్ములతోపాటు వేసీ వేయనంత జహాహరీ ఉండేది! పక్క పక్క పేటల్లో ఉన్న తల్లులు. కంచి కామాక్షమ్మలాటి

వారు, చాలా సంసార పక్షంగా ఉండేవారు: ధూప దీప నైవేద్యాలుకూడా,- తదనుగుణ్యంగానే ఉండేవి:

యిలా ఎంతకాలంనుంచో వస్తూన్నది! కాని ఒకనాడు. తెల్లవారి చూసే సరికి,- కన్యకామ్మవారి ఆభరణాలు, అంటే అప్పటికి ఆ తల్లివంటి నున్నవి కాక అలాయిదాగా ఉన్నవి మొత్తం మాయమై ఊరుకున్నాయి.

అయ్యొ ఏమైనాయ్? తతిమ్మా ఆలయాల్లో వర్దుకున్నాయి.

దానిమీద ఊళ్లో పెద్ద రాద్ధాంతం!-

యిది ఎవరి పని?-

తమ్మన ఉయ్యూరు అని, ఆలయం ధర్మకర్త స్వయంగా వెళ్ళి హెడ్డుగారితో చెప్పాడు ఫిరియాద్ రాసి యివ్వమన్నాడాయన.

కాని,- ఎలా రాయడం?-

ఏమని రాయడం?-

యీ శుద్ధ దశమీ శుక్రవారం రాత్రి రెండు ఝాముల పొద్దుపోయిన తరువాతను, శనివారం సూర్యోదయానికి పూర్వమున్నూ యీ మధ్య కాలంలో, ఆలయంలో,- చోరీ జరిగింది.

అహా!- చోరీ పక్కన హంస పాదం-

చోరీ లాటిది.

"చోరీ లాటిది"- అనేది దూఢిలేని మాట.

కనుక- మొత్తం కొట్టివేత-

ఆ కాగితం చింపివేత-

అప్పుడు హెడ్ గారన్నాడు గదా!-

"కంప్లయింటు - ఓ రూపాయికి తీసుకురావాలంటే ఒక్కటే ఉపాయం. ఆ యీ ఆలయాల్లో అర్చకుల్ని దేవతా విగ్రహాల్ని ముద్దాయిల్నిగా చేర్చాలి- అంత పాపానికి మేం ఒడిగట్ట లేమంటారా, పోయి,- మీ సొత్తు ఎక్కడుందో జమ చేసి తెచ్చుకోండి! దేవతామూర్తుల మెళ్ళోంచి ఊడలాక్కోడానికి మాకు చేతులెట్లా వస్తాయంటారా- జరిగిపోయిన దానికి సంతోషించి,- మెదలకుండా ఊరుకోండి-"

యీ సలహా గ్రామంలో పిన్నలకు నచ్చింది పెద్దలకు నచ్చలేదు:

"మనం ఊరుకుంటే. అవతలివాడు ఊరుకుంటాడన్న మాటేమిటి?- యీ అలుసు చూసుకుని రేపీపాటికి యిళ్ళల్లో జొరబడి, తీన్‌తార్- జేస్తే (అన్నాడొకాయన!".)

"నేల భోషాణాలక్కి- కాపలా కాసే నౌకరీ తప్పుతుంది-" (అన్నాడు నవ్వుతూ హెడ్ గారు)

ఒక పెద్ద మనిషికి ఒళ్లు మండింది- "అవునయ్యా,- అధికార్లు మీరు తలచుకుంటే ఏమన్నా చేయించగలరు!-" అని ఓ విషపు నవ్వు నవ్వాడు. "అది, కల్లోమాట,- మాట వరుసకు, నేన్నూ కాదు.- నన్నూ నిన్నూ పుట్టించినవాడు దిగి వచ్చినా,- నీచేత పిల్లికి బిచ్చం వేయించగలమా?-" అన్నాడు తొణక్కుండా హెడ్ గారు!

"యింటో ఉన్న తవ్వెడు గింజలూ పిల్లికి ఎలక్కూ- బిచ్చం వేవేస్తే,- మా పొయిలో పిల్లి లేచెదెల్లా!-

లేకపోతే మీ కొచ్చిన లోటేమిటి?- మీరు రూపాయిలు నూరుకు తాగుతారు కాని,- అన్నం దినే మనుషులా?-

"కాములే! మేము అసలు మనుషులమే కాములే!- ఏదో పైన సీమ రాణీ అంటూ ఉండ ఒట్టి యింతకాలము యిలాగన్నా బతికిపోతున్నాం కాని,- లేకపోతేనా,- వచ్చికలి భగ్గుమనదూ?-"

"ఆ రోజూ రావచ్చు!- దాఖలా కనబడిందిగా! దేవతల విషయంలోనే చెయి జేసుకున్నవాడు,- మనషుల జోలికి రాకుండా ఉంటాడా? గుడికన్న యిల్లు పదిలమా?-

నిజానికి,- మనలో మాట,

పేదా బిక్కీ- వాళ్ళ ఆకళ్ళన్నీ ఆ కట్టుమని, ఎవరి చిత్తం వచ్చినట్లు, ఎద్దేడు మాడల రమ్మతూంటే- ఎంతకాలం ఉంటుంది యీ రామరాజ్యం! ఎప్పుడో మళ్ళీ వస్తుంది- ఉప్పెన!-"

"బాబ్బాబు- నీ నోరు మంచిదే కాని,- అంత మాటనకు!- వెనుక వచ్చిన తాకిడికే- యిప్పటికి కోలుకోలేదు-"

"ఆ జ్ఞానం ఎవరికుంది?-"

మనలో ఎంతమందికుంది?-

ఊరో మూల దిబ్బేని పోయింది:

చేలు ఉప్పూడ్చుకు పోయినాయ్-

దేవుడు ఏ కళనో ఉండి చిన్నచూపు చూపు చూశాడు,- పోనీ మనిషిని మనిషన్నా ఆదుకోకపోతే ఎల్లా అనుకుంటున్నారా?- అందినంతమట్టుకూ, పీక్కు- తింటున్నారు-

అరగమంటే ఎలా అరుగుతుంది!-"

"దానికేం,- ఎవడి ఖర్మం వాడిది!-"

"కాని,- సమయం వచ్చింది కనుక,- నా మనసులో ఉన్నమాట చెపుతాను: యిరవై ఏళ్ళకు పూర్వం- అంటే ఉప్పెనకు ముందు- యిక్కడి జనాభా ఎంత- యిప్పుడెంత?- నాలుగోవంతు- కనుచూపు మేర- పరశురామ క్షేత్రం-

ఉన్నవాళ్లెందరు!- నూటికో పుంజెం!-

తతిమ్మా వాళ్ల-అలోలక్ష్మణా అనేవాళ్ళే వాళ్లు- అంటున్నారో,- మీరు అనిపిస్తున్నారో,- ఒక్కసారి పారజూసుకోండి!-

వాళ్ల విరుచు పడ్డారనుకోండి!- సీమరాణీ వచ్చి ఆపుతుందా?-

ముందే మేలుకోవడం మంచిది!-"

"-అంటే,- చెప్పి చెప్పి లూటీలు జేయిస్తావన్న మాట!-"

"ఒకరు చెప్పాలా?- కడుపేడుస్తూ ఉంటే కాళ్ళు జాచుక్కూచుని కబుర్లు వింటారా?-"

నేను ఖరాఖండీ మనిషిని కాను గనుక సరిపోయింది- లేకపోతే,- నీవు ఆ ముక్క అన్నందుకు యీ నలుగురినీ సాక్ష్యంకేసి,- కేసు పెడితేనో,- గంగా స్నానం తప్పదు: ఎవరి ఒళ్లు వాళ్ళు దగ్గిర పెట్టుకుని ఎదుటివాణ్ణి రొష్టు పెట్టకుండా ఉంటే- పోగా మిగిలిన వాళ్లయినా, ముప్పొద్దులూ తింటూ బ్రతకచ్చు-

ఎక్కడో మొదలెట్టి,- ఎక్కడికో తేలాం!- యిహా యీ కోమటిపురాణం కట్టిపెడదాం!"

అని హెడ్ గారు అనేసరికి,- తగిలిన వాడూ తగలని వాడూ,- మొగం యింత జేసుకుని,- మనసుల్లో కారాలూ మిరియాలూ నూరుతూ,- చల్లగా జారుకున్నారు!

- కున్నారేగాని,- ఒక్క ఆసామీకి కంటికి కునుకుపడితే ఒట్టు- హెడ్డు చెప్పినట్టే- జరిగితే అలాటి పితపకాలం వస్తే- అలగామూక ఉప్పూ పప్పూలతో ఆగుతుందా,- ఉన్నదీ మన్నదీ ఆకట్టుకుని ఉరువే గల్లంతుచేస్తే-?" కనుక బతికుంటే ఎప్పటికన్నా బాపుకోవచ్చును!- అని నలుగురూ కూడబలుక్కుని,- అనాటినుంచీ ధర్మాన బోవడం మొదలు పెట్టారు:- అప్పటికీ యిప్పటికీ- వాళ్లు అంతే! ..

పోతే,- యింతకూ మూలకారణం అయిన, ఆ ఆసామీ ఎవరు?- హెడ్ ఆరాతీయకుండా ఊరుకుంటాడా?-

ఆరా, ఎలా తీశాడు?-

తీరుబడిగా కూర్చుని ఆలోచించాడు.

యిది,- దొంగా తోడుమోతూ పనికాదు:

తల్లి దగ్గిరా, దైవం దగ్గిరా వాళ్ళు కాజేయరు.

(తరువాయి 25 వ పేజీలో)

# సంజె దీపం

(8వ పేజీ తరువాయి)

కూడుత్రైతే,- కలలో అయినా గుళ్ళోకి దొరబడడు.

వైశ్యులు — అయ్యల్లో- వాళ్ళకు నెత్తడుస్తుందని భయం-

అగసాలెలు- తల్లి బంగారం అయితే,- ఊది పారేస్తాడు కాని,- దైవం విషయంలో ఉహుఁ-

పోతే యిహ బ్రాహ్మణులు-యిలాటిదేదన్నా పుడితే అక్కడే పుట్టాలి!- పొరబాటు చేయడం దానికి ప్రాయశ్చిత్తం చేసుకోవడం రెండూ వాళ్ళకు తెలుసు- పైగా,- వాళ్ళది నుడిగట్టుకున్న కులం యిలాటి పిచ్చి ఊహుఁ-

ఆఁ- చిక్కింది కిటుకు!-

అయితే,- యిది, అంకారి పిచ్చాడి పనే అయ్యుంటుంది- ఎప్పుడూ ఏ గుళ్లో చూసినా వాడే!-

యిలా అనుకుని, హేడ్ వాణ్ని వెదికి ఓ రోడ్డు మీద,- పట్టుకున్నాడు!

అంకారి పిచ్చాడంటే,- లంక సూరావధాన్ల కొడుకు- కడసారపువాడు! పిచ్చంటే- ఒకరి జోలికీ శొంఠికీ వచ్చేవాడు కాదు, దేవుడు గుళ్ళోకాని, పెళ్ళివారి యింట్లో కాని భజంత్రీలు వినబడటం తరవాయి- వాడక్కడ ప్రత్యక్షం... రెండు చేతుల్తో,- గాలిలో డోలు వాయిస్తూండే వాడు నిత్యానందుడు-!

"యిదిగో అంజనేయులూ!-

ఏ గుళ్లోకి!-"

"పొన్న చెట్టు గుళ్ళోకి-

"అక్కడ అమ్మవారు లేదుగా!- పోలీసులు పట్టి కెళ్ళారు, అవును, పోలీసు వాళ్ళు!- దొంగాణ్ణి పట్టుకుంటారే- వాళ్ళు!- మరే,- అమ్మవారే దొంగతనం జేసిందిట- కన్నికామ్మ వారి గుళ్ళోకి వెళ్ళి, నగలన్నీ తెచ్చుకుందిట-!

పిచ్చవాళ్ళు!- వాళ్ళకేం తెలుసు? అంజయ్య పట్టుకెళితే - అమ్మవారిని పట్టుకున్నారు- మరే, అమ్మవారే,- అక్కడ కూచుని నవ్వుతూంది- ఎందుకు నవ్వుతూంది- నేను నగలెట్టుకుంటే మా అంజయ్య పిలకెట్టుకున్నాడో హోయ్- అంటూంది- పద పోయి కనుక్కుందాం- బాజాలు వాయించు!-"

అంజయ్యి ఎగిరిగంతేసి రెండు చేతులతోనూ పిలక పట్టుకుని పరుగెత్తబోతే, హేడ్‌గారు వాడిని పట్టుకుని- అంజయ్యోవ్! పైన జూసు అవేమిట్, పావురాల్లాగా కనిపించడంలా? అవి, పోలీసువాళ్ళు, అమ్మవారికి కోపంవచ్చి, హామ్ హూమ్ అనేప్పటికి-వాళ్ళకే వెక్కలొచ్చి ఎగిరి పోతున్నారు! అమ్మవారు, గుళ్ళోకి వెళ్లి పోయిందిగా.- మనమూ పోదాం, పద!--

అంజయ్య వొడు తీశాడు!

"పిపిచ్చి పేదవాళ్ళకు కూడెకుతూందయ్యా!" అనుకున్నాడు హేడ్-

యింతసేపూ,- హేడ్ అనడమే కాని,- అతగాడికి పేరు లేదా?- అనరేం?-

బసరయ్య - అంటే భ్రమరాచార్యులు-

ఎవరో, ఒకరో అరో, - అలా పేరెట్టి పిలిచే వాళ్ళు,- తతిమ్మా యావన్మందీ,- హేడ్ అవడమే. చేతిలో అధికారం ఉంది కదా,- అని, ఆ మనిషి- యిలా మూజువాణీగా, పెత్తందారీ చలాయించడమేనా? ఓ దొంగనూ, తోడు మోతునూ, పట్టుకోవడమంటూ ఉందా? అంటారా?-

యింటి దొంగన్ను, పట్టడంలో యితగాడు- బలే మొనగాడు-

ఎలాంగటే, చిట్టూరి అప్పయ్య అంటే జీడి పప్పు యెందకటసుబ్బమ్మ పెసమిటి — వాళ్ల యింట్లో,— దొండకాయ వండి నప్పుడల్లా,- కూర గిన్నె మాయం కావడం మొదలెట్టితే — దొండకాయకూ దొంగబుద్ధికీ,- సమన్వయం కుదిర్చి,- కిటుకు తెలుసుకోలా?—

అందాకా ఎందుకు,- 'అస్మాదితో బ్రహ్మ' అనే ముక్కతో,- గాదేపల్లివారి యింట్లో మాయమైన,- చిల్లరమల్లర సామానూ, మళ్ళీ యథాస్థానానికి రప్పించలా?-

ఎలా అంటారా,- అవి కాశీ మజిలీలంత కథలు-యిప్పుడు కాదు!

...హేడ్‌గారిది,- అఘోరకం కట్టామతం! ఏ మనిషిగన్నా-'దొంగ' అనడం అయన సహించే వాడు గాడు!

'దొంగ' అనిపించుకునే అర్హతఉన్నవాడూ,- అందుకు పూజలందుకుంటూన్నవాడూ,- ఆ గోపాలకృష్ణుడొక్కడే- మరే మనిషీ ఆ గౌరవానికి,- తగడు-!

యిది,- ఆ గ్రామంలో వారికి ఉపదేశంలాటిది! ఉపదేశం చేసిందెవరయ్యా అంటే,-- అంబటిపూడి కృష్ణానందముని,- పుట్టుభోగి,- సదా-బ్రహ్మచారి: కలవారిబిడ్డ! - కావాలిసినంత చదువున్న వాడు: గూడూరుకు పోయే దొంకవారను వారికి పెద్ద తోట ఉంది: అక్కడ ఓ మందిరం: అందులో అష్టమహిషీ సమేతులై, శ్రీకృష్ణస్వామి వారు,- నిత్యపూజ లందుకునేవారు: కృష్ణానందంగారు:-మున్నూటఅరవైరోజులూ,- కృష్ణుడి దివ్యకథలను,- పసిపిల్లబాలాదికీకూడా అర్థమయేట్టుగా చెపుతూండేవారు: అయన జన్మ అందుకూ!

'యశోదమ్మ,- ఆ చిన్ని కిష్టమ్మ అందరి యిళ్ళల్లోంచీ వెన్న యెత్తుకువచ్చి మెక్కుతున్నాడని విన్నప్పుడు ఏమనుకున్నదిటా—

లోకోత్తరుడైన తనయుడు కావాలని,-బ్రహ్మను వేడుకున్నాము: ఆ పరమేష్ఠి చిలిపి తనానికి పోయి,- లోకోత్తరుడైన చోరుణ్ణి అనుగ్రహించాడు యిదేమాఅని!—

బాలకృష్ణుడు,- మన్ను దిన్నాడు,- వెన్న దిన్నాడు అంటే,- ఎందుకు తినడూ?--

అవతారం ఎత్తినంత మాత్రాన, అసలు ఆపేక్ష అంతఃకరణాలు ఎక్కడికి పోతాయి?-

విష్ణుమూర్తివారికి పాలసముద్రం అత్తవారిల్లు కదా!- యీ అవతారములంటూ ఎత్తకపూర్వము వారు, యిల్లరికమున్నవారేకదా!

దేవుడుకాని,- మనిషికాని,- అత్తవారింటి పెట్టు పోతలు ఆపేక్షించక పోవడమంటూ ఉంటుందా?

అందుకే వారు వెన్న దినటం!-

సరేనయ్యా,- వెన్నదినటం మట్టుకు బాగానే ఉంది,- వెన్నదిన్ననోటికి మన్నుదినడం మనసొస్తుందా అంటారా?-

అందులో అంతర్యం యిదయ్యా!

భూదేవి ఎవరు,- విష్ణుమూర్తి భార్యకదూ?- గత అవతారము అన్నింటిలోనూ, కార్యాంతరవ్యగ్రతవల్ల,- భార్యను అంటిపట్టుకుని ఉండటానికి వీలుకలుగకపోవడంతో.- యీ అవతారంలో ఆ కొరత తీర్చేందుకు అన్నట్లు,- చిన్నికృష్ణమ్మ- బహుకాలం పొరాడుతూండేవాడు, అంటే భార్యను పట్టుకుని ప్రాకులాడేవాడు! 'ఓసీ ఓర్పే నీకు పేరుగదే!- యికనీకు విరహవేదన కలిగించను-- మరి అవతారము లెత్తను,-'అని అనునయించడంలో,- ముద్దుగా నచ్చచెప్పడంలో ఈ పసిపాపడు, మన్నులోపడి పొరలాడుతున్నాడు,- అనే భావన అజ్ఞానులకు కలిగి ఉండవచ్చును: యిల్లాలి చెక్కిట నున్న మకరికా పత్రముల జాలూకు కస్తూరి,- రసంత,- నాథుని పెదవులకు సోకినట్లు,- ఆ దేవదేవుని శృంగారలీల,- అన్వయించుకోలేక,- తనయుడనే వ్యామోహంలో ధన్యురాలయిన యశోదమ్మ-బాలుడు మన్ను దింటున్నాడని,- అనుకోవచ్చు:

యిందులో ఒక్క స్వారస్యం మనం గ్రహించాలి: ఆద్యంతములులేని,-ఆ శ్రీమన్నారాయణుడంతటివాడు,- తల్లిచేత పెంపకానికి మొగంవాచిపోయి,- ఆ ముచ్చట, తీర్చుకునేందు కోసం,

యిలా అవతారం ఎత్తి,- చిన్నతనపు చిలిపి తనాలు చేసినాడయ్యా !-

పరమార్థ మేమంటే-కని పెంచే తల్లులకూ, కానున్న తల్లులకూ,- చిన్నా పెద్దా విచక్షణ అక్కరలేకుండా, చేయెత్తి మొక్కితే,- చిన్ని కృష్ణమ్మ కటాక్షం మనమీద పరిపూర్ణంగా ప్రసరించగలదయ్యా !—

యిలా రోజుకో విశేషం చెప్పుకునేవాడు—

యిలా ఉంటుండగా, కొంతకాలానికి,- నరయ్య భార్య,- చూలింతరాలైంది. ఊరూ నాడూ విడ్డూరంగా చెప్పుకున్నారు: సలక్షణంగా చెంబెడు నీళ్లూ పోసుకుంది. పిల్లవాడికి 'లక్ష్మీ కాంతం' అని పేరుపెట్టారు :

అనుదినమూ దీవిస్తూంటుందే, ఆ పెద్ద ముత్తైదువ పేరే - అది !-

అంతవరకూ బాగానేవుంది.-

కాని, అలనాడు ఆ దేవకీ దేవమ్మలాగా,- కన్నదేగాని,- పెంపకం మరొకరిదైంది.

అదెలాగంటే -

పసివాడికి, అయిదో నెల జొరబడుతూండగా, ఎక్కడనుంచి వచ్చిందో,- ఓ కొండముచ్చు, యింట్లో -జొరబడి తొట్లె పిల్లవాణ్ణి, ఎగనెత్తుకు పోయింది: ఓ నడికొప్పు ఎక్కి కూర్చుంది: ఊరునాడూపోగయింది, కాని - ఏమిటి చేయడం? బెదిరిస్తే,- గిరవాటు వేస్తుందేమోనని భయం: అందరూ కళ్ళప్పగించి చూస్తున్నారు: కాళ్లు తొక్కుకుంటున్నారు:

యిందర్నీ చూసి, అదీ బెదిరిపోయిందేమో,- ఆయింటిమీంచి, మరో యింటిమీదికి ఎగురుతూ పోతూంది: దానివెంట జనం :

అలా,- గ్రామానికి ఓ పెడంతా తిప్పింది.

వేసంకాలం-ఎండ నెత్తికెక్కుతూంది: పిల్లవాడు కడట్టి పోడూ,-

ఆ తల్లికి మతోయింది?

యిచ్చిన దేవుడా!- బిడ్డను నీకే యిచ్చేస్తున్నాను! నీవే కాపాడు!- వాడు నాబిడ్డకాడు!- నాకు అక్కరలేదు; నీవే బతికించుకో! అని గగ్గోలుపెట్టి సొమ్మసిల్లి పోయింది:

అలాగే,- దైవం రక్షించినట్లుగా బిడ్డ మళ్ళీ దక్కాడు!- ఎలా?-

వీళ్ళయింటికి ఒక ఫర్లాంగు దూరంలో,- కంచరవాళ్ళ యిల్లుంది: నరయ్య అని మాంచి బందోబస్తుమనిషి! అతగాడికి, యీ కబురు తెలిసింది. మాంచి నిబ్బరం ఉన్నవాడు కావడంతో,- వెంటనే ఏం జేసాడంటే-

దొడ్లో,- పండువాగు తేరిన అరిటిగెల ఉంటే నరుక్కొచ్చి,- ముందు నుదురు మీద వేశాడు. పెళ్లానికో కేకేసి,- జనానికి ఎదురెళ్ళి,- ఎక్కడి వాళ్ల నక్కడ్కే,- ఆపు జేశాడు !

మర్రి, కాస్త సేపట్లో, కొండముచ్చు యీ యింటి మీదికి రానే వచ్చింది- పళ్లు కంటపడటంతో, పిల్లవాడిని జారవిడిచి, వాటికి ఎగబడ్డది.

అలా, అది దాని ధ్యానలో అది ఉంటే,- నరయ్య పెళ్లాం'- మాంచి సాహసురాలు,- వెనుకవారగా,- ఎక్కివచ్చి,- పిల్లవాడిని చటుక్కున అందుకోంగా,- కొండముచ్చు,- ఎగిరి మనిషి మీదకు వచ్చింది,- ఆవిడ, పిల్లవాడిని,- ఓ చేత్తో పొదివి పట్టుకుని,- కుడిచేత్తో అదుముకుంది :

అది,- చేతికంద కరచింది : కాని,- ఒక్క విదిలింపుతో కింద పడ్డది ! పడే పడటంతో,- ఎలికలవాడు ఉచ్చేసి పట్టేశాడు :

దాన్నేం జేశారు ! ఒంటినిండా నామాలు పెట్టి చిన్న తిరుపతిలో వదిలిపెట్టారు :

పిల్లవాడు,- అల్లా మళ్ళీ దక్కాడు : ఆ తల్లి అన్నమాట ప్రకారం,— నరయ్యా, నరయ్య పెళ్లాం,- వాడికి తలిదండ్రులైనారు :

అందుకు, ఓ పెద్ద మీమాంస వచ్చింది-

కమసాల్ల పిల్లవాడు కంచరియింట పెరగడానికి కులంవాళ్లు ఒప్పుకుంటారా ?- మీ బిడ్డ మీకు బరువైతే,- మేం పెంచుతాం అంటే మేం పెంచుతాం అన్నారు: కాని,- ఆ తల్లి ససేమిరా అంది : నా బిడ్డ నాకు దక్కడనే దైవానికి వదిలాను : వాడు - ఆ తల్లి కిచ్చాడు- యిందులో మన ప్రమేయం లేదంది :- అంతతో వాళ్లూరుకుంటేనా ?- కులంలోంచి వెలివేశాం అన్నారు. అంతే కదా అన్నారు వీళ్లు,-

హేడ్‌తో కూర్చిన పని,- ప్రతిఘటించనీయడం మంచిది కాదనుకుని,- ఎవరికివారే,- సరిపెట్టుకుని ఊరుకున్నారు :

యిహ,- నరయ్య సంగతి, చిన్నప్పుడే తల్లి లేకపోయింది-

తండ్రి,- ప్రాణంలాగా చూసుకునే వాడు,- అతగాడు మంచిపని వాడు,- కురిపివాడూ రాటుదేరి,- చేతికి అక్కరకు వస్తున్నాడూ,- అనే సమయానికి,-

అతడికేం బుద్ధిపుట్టిందో కాని,- ఎక్కడి మంచో,- అర్ధాంతరంగా,- ఓ అమ్మవారు తల్లిని తెచ్చిపెట్టుకున్నాడు : సరే బాగానే ఉంది, కాని,- అల్లా అలాయిదాగా వచ్చిన మనిషిని అమ్మా అని పిలవమన్నాడు : నరయ్యకు,- గ్రాయికం వచ్చింది గనుక ఊహు:- అన్నాడు : అలా అని ఆ యింట్లో ఉండగలడా ? పడలేక,- ఉడాయించాడు: ఎవడికాళ్లో పట్టుకుని, ఓ టాప్పాడవలో పడి,- పట్నం జేరుకున్నాడు : అక్కడో బత్తుడి దగ్గర నౌకరికి కుదిరి,- పదేళ్ళపాటు అంటిపెట్టుకుని ఉండి,- చెయి దిరిగిన పనివాడైనాడు: అప్పటికి,- ఆ ఆసారికి,- వీడిమీద నమ్మకం కుదిరిందో ఏమో, అసరంగంలోకి దింపాడు : అంటే ఏమిటి ?- విచ్చు రూపాయలు చేయడం :- కురిపివాడు చూపిస్తే,- అందుకు పోయినాడు : అలా అయిదేళ్ళు సాగింది :

ఓనాడు,- ఓ సాధువు వీళ్ళ యింటికి వచ్చాడు,- సాధువులూ సన్యాసులూ వస్తూండటం మామూలే,- ఆ వచ్చినవాడు,- నరయ్య వంక అదే పనిగా చూసి,- "ఒరే బచ్చా ! ఏ పొద్దున పుట్టావ్,- ఎగువ కొచ్చావ్,- పుట్టిన చోటుకి పోయి పుణ్యం జేసుకోరా,- మీ అయ్య నీ కోసం కాచుకున్నాడురా :- ఆ యమ్మి ఉందని పికరా ?- అప్పుడే వదిలిందిరా : పోరా :-" అన్నాడు :

ఆ సారికి,- యిలాటి వాళ్ల మాటలంటే మహా గురి : నరయ్యకు అర్థంకాలేదు కాని,- తాను అర్థంజేసికున్నాడు : వెంటనే మూటా ముల్లె కట్టించాడు : పని ముట్లన్నీ యిచ్చాడు : గుమ్మడికాయంత వెండి, వెలక్కాయంత బంగారం యిచ్చాడు : యిస్తూ అన్నాడు కదా- "యిక పోయి యింటిపట్టున బతుకు : అపరంజితో లక్ష్మి అమ్మవారి విగ్రహంజేసికో,- రెండో ముద్ద భద్దిరంగా వాడుకో,- చేసినదాంట్లో సగం ధర్మానికిచ్చి,- మిగిలింది భుక్తికుంచుకో,-" అని చెప్పి పంపించాడు.

ఆ మాట ప్రకారం,- నరయ్య తిరిగివచ్చి,- తండ్రిని కళ్ళ చూసుకుని,- ఆ బ్రతుకు వెళ్ళమార్చి,- ఓ యింటివాడై,- ఉంటున్నాడు :

కంచరంలోనూ గట్టివాడే,- కాని,- ఆ విషయంలో అతి మంచికిపోయి,- కాసూ వీసమూ గడించేవాడు కాడు : పొట్టా గడవక పోదని బెంగ లేదుగా,-

ఆ సాములు, గల్లా నిలువజేసుకున్నట్టు సాలుసరికి సరిపోయే కడుపులు, మంచి రోజుచూసి తయారు చేసేవాడు : వాటిని పాతగిలేసి,- సంసార పక్షంగా వాడుకుంటూ ఉండేవాడు :

అలాటి నరయ్య చేతుల్లో పెరిగాడు కాంతయ్య : బుద్ధి తెలిసీ తెలియని యీడు వచ్చింది-

పెదన పైడమ్మ సంబరాల్లో- అమ్మవారు ఉరుకులూ పరుగులూగా ఊరేగుతూంటే- దారి పూజగా అందరూ- దోసపళ్లూ డబ్బులూ విస దడం కొంతయ్య చూశాడు! అదేమిటని తల్లిని- అంటే సరయ్య భార్య చుక్కమ్మను- అడిగాడు ఆ తల్లి చలపను పేదా బిక్కీ- బతికేందుకు!- అంది!- అయితే- మిగతా రోజుల్లో- వాళ్లు ఎలా బతుకుతారు?- అన్నాడు? నీలాటివాళ్ళు ధర్మంజేస్తే- అని ఆ తల్లి నవ్వుతూ అంది-

ఆ మాట పట్టుకున్నాడు, కొంతయ్య, రోజూ తండ్రిని వేధించేవాడు! నాన్నా! నాకు డబ్బులియ్ ధర్మం జేస్తానని!

చివరకోవాడు సరయ్య- యిచ్చేది- నేను కాదు నాన్నా,- మన యింట్లో ఉన్న లక్ష్మీదేవి! అని చెప్పి,- చందనం ముద్దలో,- గోప్యంగా ఉంచి కొలుచుకుంటూన్న ఆ దేవీ మూర్తిని, పిల్లవాడికి- చూపించి- మొక్కించి,- యిక వాడు స్వతంత్రంగా వ్యవహరించేందుకు వలసి నటువంటి చే మెలకువ నేర్పడంతో,- ఆ కొంతయ్యకు, అది మొదలు,- అదే వృత్తి,- అదే దక్షి-

కొంతయ్య భూమ్మీద ఉన్నంతకాలమూ బీద సాదకు- పొట్ట చేతపట్టుకోవలసిన అగత్యం లేకపోయింది! అంటే దూకలు విరజిమ్మే వాడనా- కాదు! యింటికి వచ్చి చేజాచిన వాడి కల్లా- దిన వెచ్చమిచ్చి, పై ఖర్చుకో విచ్చు బేడ యిచ్చేవాడు!

అంతేనా,- అంతకు మించి ఘరానాగా ధర్మం చేయలేదా,- అంటే- చేసి ఉండవచ్చునేమో కాని, రెండో కంటికి తెలియలేదు-

సాతాని మన్నారుస్వామి- తూర్పుబాపన్న చెరువు గట్టున రామమందిరం కట్టిస్తానని యింటికో పిడికెడు బియ్యం పోగు చేసేవాడు! అది ఆతగాడి జన్మ తపన! అలా పదేళ్ళు పోగుచేసినా, పునాదులకు పైన మరో మూరెడు పైకి లేవలేదు! ఆ రోజు కారోజు పైనబడ్డ కొద్దీ మనిషి మునపటిలాగా,- తిరగలేక పోతున్నాడు! ఒకనాడు,- కొంతయ్య యింటి దగ్గిర కాళ్లు పట్టుకుపోయి- రామా! నాకీ సుకృతం దక్కించవా తండ్రీ!- అంటూ అనుకున్నాడు!

అది- కొంతయ్య విని ఉండవచ్చునేమో మనకు తెలియదు! కాని,- మళ్ళీ శ్రీరామనవమి నాటికి మందిరం పూర్తి అయి,- ఉత్సవం జరిగింది!-

ఆ తగులూ మిగులూ, కొంతయ్యే భరించాడంటారా?- గ్రామంలో ఎవరూ,- ఆమాట అననిమాట నిజమే కాని,- ఉన్నటుండి వీడికి యీ లక్ష్మీ కటాక్షం ఎలా కలిగిందా అని- ఒకరిద్దరు పామేదాలు అనుకున్నమాట వాస్తవం-

సరేనయ్యా,- అప్పటిమాట కేమొచ్చెగాని,- యిప్పుడు ఆ గ్రామమూ,- అలాటి ధర్మాత్ములూ లేరనేగా,- నీవు అనేది! ఒప్పుకున్నామే అనుకో!-

పోనీ,- యీ ఒక్క విషయం,- తెలిస్తే- చెప్పు!- ఆ లక్ష్మీదేవి విగ్రహం ఏమైంది?

ఏమౌతుంది?- ఆ చందనపు ముద్దలోనే ఉంటుంది! మళ్ళీ కాలం కలిసొచ్చి మరో కొంతయ్యంటూ పుట్టుకొస్తే- అప్పుడు అతగాడి కంటపడుతుంది-

పోనీవయ్యా! ఆ రామమందిరమన్నా ఉందా?

మందిరం ఉంటే మట్టుకు రాముడుండద్దూ- మీ మహాపట్నంలో, మీలాటి యోధాను యోధుల మధ్య,- ఒకవేళ ఉందామన్నా,- వాడుండగలడా?-

నిజంగా, మీరు ఉండనిస్తారా?-

అలా అయితే- సంజెదీపం వేళ, చల్లనివేళ- మీకైన యిల్లాలి లాలింపు చూపులో,- లక్ష్మీదేవి లేదా?- మీ బాలుడి చిరునవ్వే శ్రీరాముడు కాడా?-

—— :o: ——

## గడ్డిపూవు

(22 వ పేజీ తరువాయి)

"అతనిలో వోర్పు నశించింది రమణీ. పరోక్షంగా విని, ప్రత్యక్షంగా చూసి ఎన్నోసార్లు అతను నిన్ను క్షమించేడు!.... కానీ.... అతని మంచిని నువ్వు దుర్వినియోగం చేసుకున్నావు. ఫలితం అనుభవించక తప్పదు! ఏనాటికైనా అతనిని చేరుకోగలవేమో! ఆ దైవాన్ని ప్రార్థించుకో.... శెలవ్" అంటూ లేచి నిల్చున్నాను! నన్ను వెర్రిగా చూసింది, మౌనంగా బరద్దించుకొని బైటపడ్డాను! ఏదో బాధ.... అప్పులు పోయినంత విచారం! దుఃఖం కంటినిండా పేరుకొంది! బోరున ఏడవాలనిపించింది! పరుగు పరుగున గదిలోనికి ప్రవేశించేను!.... నా కంటినుండి నీటి బిందువులు జల జలా రాలేయి!.... ఏమిదో యీ అనుబంధం?

"విచారించి లాభంలేదు శివా! జరగవలసింది జరిగింది! అతను యీనాటికేనా కళ్ళు తెరిచే..! మనకి దూరమయ్యేడనే అనుకోవాలేకానీ.... అతను నిజమైన సుఖాన్ని యిప్పటినుండే పొందగలడు! ఈ ఉత్తరం చదువుకో!" నారాయణ స్వరంవిని తలెత్తేను! చిరునవ్వు చిందిస్తూ ఎదురుగా నిల్చున్నాడు నారాయణ! ఆశ్చర్యంగా చూసేను! అతను అందిస్తున్న కవర్ని అందుకున్నాను!

"నువ్వెప్పుడు వచ్చేవ్ నారాయణా" అడిగా కవర్ని చింపుతూ!

"నువ్వు రమణితో మాట్లాడుతున్నప్పుడు" నవ్వుతూ అన్నాడు!

"ఆమె ఏమంటున్నది" అడిగాడు! అతనిని మూగగా చూసేను!

"జరిగిన దానికి విచారిస్తున్నది! విడిచి వెళ్ళిన రఘూని వెతికి తెమ్మంటున్నది! పాపం అమాయకురాలు!" అన్నా! పెద్దగా నవ్వేడు!

"ఆమె అమాయకురాలా! కాదు.... ఆమె అవినీతికి నిలయమై అక్రమాలతో ఆ అమాయకుడిని ఆటలాడించినరాక్షసి.... కుంటి.... స్త్రీ....!" అన్నాడు కోపంగా! అతనిని పరీక్షగా చూసి కవరులోని కాగితాన్ని బైటికి తీసేను....

"ప్రియమైన శివాజీ!

"అంతా వింతగా వుందికదూ! ఈ జీవితమే వింత కథ కదూ! ఆ కథలో ఎన్నో సంఘటనలు జరుగుతాయి! ఎన్నో పాత్రలు సజీవంగా నడుస్తాయి! కానీ.... ఆ నడకకి అర్థం వాటికి తెలీదు! ఒక మనిషికీ మరో మనిషికీవున్న అనుబంధం ఎవరికీ అర్థంకాదు! మనిషిగా పుట్టినందుకు మరో మనిషితో సంబంధం వుండాలనటం పరిపాటి...! కానీ.... ఎందుకు వుండాలన్న ప్రశ్నకి జవాబులేదు....!

నీతో పరిచయం వింతగా జరిగింది! కవిగా పరిచయం అయేవు! నీ కథలు నన్ను ఏవో లోకాల్లో తేల్చేయి! ఆఖరికి నీ కథేనా నా కళ్ళు తెరిచింది!